# ఆర్‌కే కళాశాల విద్యార్థులకు ఉద్యోగావకాశాలు



జాబ్‌మేళాలో అర్హత సాధించిన విద్యార్థులకు పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 3 (కెఎన్ఎన్) :మండలంలోని కేతనకొండ ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో 63 మంది ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాల విద్యార్ధులు ఉద్యోగాలకు ఎంపికఅయ్యారు. మెగాజాబ్ మేళాలకు విద్యార్ధులనుంచి విశేష స్పందన కనిపించింది. దాదాపు 700 మంది విద్యార్ధులు పాల్గొనగా అందులో 207 మంది వివిద కంపెనీలో ఆఫర్స్ సాదించారని కళాశాల చైర్మన్ ఎంఎ కొండయ్య తెలిపారు. వీరిలో 63 మంది తమ కళాశాలకు చెందిన విద్యార్ధులు హాజరు కావడం తనకు సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాల సెక్రట్రీ మహేంద్రనాద్ మాట్లాడుతూ టెక్ మహేంద్ర, పోలారిస్, టాటా బిజినెస్ సొల్యూషన్స్, కార్వీ, జెటీ సొల్యూషన్స్, బిగ్‌సీ, జాస్పర్, ఎలెన్స్, తదితర కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్ధులకు మంచి భవిష్యత్ నిచ్చేవిధంగా ఈ జాబ్‌మేళాను నిర్వహించినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య, ఏవో కస్తూరి రంగయ్యలు పాల్గొని జాబ్‌లు సాధించిన విద్యార్ధులను అభినందించారు.



# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

# జాబ్‌మేళాకు విశేష స్పందన



**ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ఆర్కే కళాశాల చైర్మన్ కొండయ్య, మహేంద్రనాథ్, తదితరులు**

కేతనకొండ (ఇబ్రహీంపట్నం): ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. సోమవారం 14 కంపెనీల ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు ముఖాముఖి నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి 700 మంది విద్యార్థులు ఈ మేళాలో పాల్గొన్నారు.వీరిలో ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 63మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. కళాశాల చైర్మన్ ఎం.ఎం.కొండయ్య మాట్లాడుతూ విద్యార్థులు జాబ్‌మేళాలను ఉపయోగించుకుని ఉద్యోగాలను పొందాలన్నారు. ఉద్యోగాలకు ఎంపికయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ కార్యదర్శి డాక్టర్ ఎం.మహేంద్రనాథ్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య అభినందించారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఏవో కస్తూరి రంగయ్య, ప్లేస్‌మెంట్ అధికారి విజయ్‌రాజు పాల్గొన్నారు.

# ఆర్.కె.ఇంజనీరింగ్ కళాశాల జాబ్‌మేళాలో 207 మంది ఎంపిక

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 3 ప్రభాతవార్త

కేతనకొండలోని ఆర్.కె.ఇంజనీరింగ్ కళాశాలలోనిర్వహించిన జాబ్ మేళాలో 207 గురికి ఆయా కంపెనీలు నియామక పత్రాలు అందచేశాయని కళాశాల ఛైర్మన్ ఎం.ఎం.కొండయ్య తెలిపారు. తమ కళాశాలకు చెందిన 63 మందికి నియామకపత్రాలు లభించాయని తెలిపారు.వివిధ ప్రాం తాలకు చెందిన వారు 500 మంది తమ కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు ఇంట ర్వ్యూలకు హాజరయ్యారని తెలిపారు.కళాశాల డైరెక్టర్ డా.మహేంద్రనాద్ మాట్లాడుతూ తమ కళా శాలలో విద్యార్థులకు ఇంటర్వ్యూలలో పాల్గొని విజయం సాధించేందుకు అవసరమైన సి.ఆర్.టి శిక్షణ ఇస్తున్నామని అందువలన్లనే తమ విద్యార్థులు ఎక్కువమంది కాంపస్ ఇంటర్వ్యూలలో ఎం పికవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.రామకృష్ణయ్య,ఎ.ఒ కస్తూరి రం గయ్య, ప్లేస్‌మెంటు ఆఫీసర్ విజయరాజు,వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

వార్త
Tue, 04 April 2017
epaper.vaartha.com//c/18049408